క్లుప్తంగా

పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

తలకొండపల్లి: పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం మండల పరిధి పడకల్‌లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆధ్వర్యంలో ఆయన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు అఖిల్, అనిల్ నేతృత్వంలో.. హైదరాబాద్ కామినేని ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో 351 మందికి పలు రకాల వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకర్, శ్రీశైలం, వెంకట్‌రెడ్డి, విజయ్ కుమార్, నరసింహ, శ్రీశైలం, రమేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

విద్యాధికారికి సన్మానం



ఎంఈఓను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

తలకొండపల్లి: మండల విద్యాధికారిగా చాంప్లా నాయక్ శుక్రవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఈఓను బోధన సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఇందులో ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సి లక్ష్మీ, రామానాథం, అంజయ్య, విష్ణుమూర్తి, పాండు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది మల్లేశ్, శేఖర్, విజయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

శుభ్రంగా ఉంచుకోవాలి



అవగాహన కల్పిస్తున్న నాయకులు

కడ్తాల్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు పోతుగంటి అశోక్, పంచాయతీ కార్యదర్శి సందీప్ సూచించారు. శుక్రవారం మండల పరిధి చల్లంపల్లి గ్రామం వంపుగూడలో స్వచ్ఛత హి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు.. పంచాయతీ సిబ్బంది, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి ప్రజలకు తాగునీటి, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఆరు బయట చెత్త వేయరాదని, ఇంటి ముందుకు వచ్చే చెత్త సేకరణ వాహనంలో వేయాలని సూచించారు. మల్లీశ్వరి, రాములు, జయేందర్, మౌనిక, రాణి, రాములమ్మ, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

సేవా భావం కలిగి ఉండాలి

ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి



దాతను సన్మానిస్తున్న ఎంపీడీఓ

యాచారం: ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలని ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛత హి సేవలో భాగంగా శేఖర్ మామ ఫౌండేషన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంగోత్ వెంకటేశ్ సంయుక్తంగా శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయానికి 50 ప్లేట్లు, 50 గ్లాసులు, 10 బకెట్లు, 10 బేషన్లు తదితర వంట సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. అడిగిన వెంటనే వెంకటేశ్ వంట సామగ్రి అందజేయడం అభినందనీయమన్నారు. అనంతరం దాతను సత్కరించారు. మండల పంచాయతీ అధికారి శ్రీలత, శైలజ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఇబ్రహీంపట్నం రూరల్: మరియపురం ఫీడర్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని శాఖ ఏఈ జయన్న శుక్రవారం తెలిపారు. ఫీడర్ పరిధి ఇందిరమ్మ కాలనీ, మారం కన్‌స్ట్రక్షన్, బొంగ్లూర్ టోల్‌గేటు తదితర ప్రాంతంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

పర్యాటక ప్రాంతాలకు ప్రాచుర్యం

ఇబ్రహీంపట్నం: పర్యాటక ప్రాంతాలకు మరింత ప్రాచుర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కళాశాల యువ టూరిజం క్లబ్ సమన్వయ కర్త పవన్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల ఆవశ్యకతను వివరించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కృష్ణ మాట్లాడుతూ.. పర్యాటకంలో భాగంగా స్థానిక సంస్కృతులకు, చరిత్రలకు ప్రాధాన్యత ఇస్తూ, పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. అధ్యాపకులు సురేష్, నరేందర్‌రెడ్డి, రావు, రాకేష్‌భవాని ఉన్నారు.



ఆమనగల్లు: కొండా విగ్రహానికి నివాళి అర్పిస్తున్న అధికారులు, పద్మశాలిసంఘం నాయకులు



ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్లలో మున్సిపల్ చైర్మన్ నిరంజన్‌రెడ్డి, వైస్ చైర్మన్ యాదగిరి తదితరులు

‘కొండా’ సేవలు చిరస్మరణీయం

- బాపూజీ జీవితం అందరికీ ఆదర్శనీయం
- ఆచార్య జయంతి వేడుకల్లో వక్తలు

ఆమనగల్లు: స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీ ఆదర్శనీయమని ఎంపీడీఓ మాధురి, పద్మశాలి సంఘం మండల నాయకులు అన్నారు. ఆచార్య సేవలను కొనియాడారు. కొండా జయంతి సందర్భంగా శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, చేనేత సంఘం ఆమనగల్లు అధ్యక్షుడు గాజుల శ్రీను, సంఘం నాయకులు అప్పం శ్రీను, శివలింగం, ప్రసాద్, శ్రీదర్, మహేశ్, కోట అశోక్, వాసు, జగదీశ్, అప్పి, రమేశ్, శ్రీనివాస్, సత్యం, శ్రీను, మధు, ఏలె నిరంజన్, ఎంపీఓ ప్రసన్నరాణి తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్: స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ అందించిన సేవలు చిరస్మరణీయమని సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తా అన్నారు. ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఆచార్య కొండా జయంతి వేడుకలను బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా చిత్రపటానికి సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్ గుప్తా తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపీపీ ఆనంద్, పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ సర్పంచ్ ఎల్ఎన్‌రెడ్డి, నాయకులు లాయక్‌అలీ, నర్సింహ, నరేందర్ రెడ్డి, అశోక్, చెన్నయ్య, శేఖర్‌నేత, అశోక్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, మహేశ్, వెంకటేశ్, సురేశ్, కృష్ణ, బ్రహ్మచారి, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్: లక్ష్మణ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న వెంకటేశ్ గుప్తా తదితరులు

ఆదిబట్ల పుర కార్యాలయంలో..

ఇబ్రహీంపట్నం రూరల్: తెలంగాణ పోరులో కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివని ఆదిబట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. కొండా జయంతి సందర్భంగా పుర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి చైర్మన్‌తో పాటు, వైస్ చైర్మన్ కమాండ్ల యాదగిరి నివాళి అర్పించారు. కమిషనర్ బాలకృష్ణ, ఇంజినీర్ వీరాంజనేయులు, సిబ్బంది స్వప్న, శ్రీను, సదానందం తదితరులు ఉన్నారు.

తుర్కయంజాల్‌లో..

తుర్కయంజాల్: నేటి యువతకు కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం ఆదర్శం అని మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని పుర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. ఇందులో కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఐలయ్య, కౌన్సిలర్లు మంగమ్మ, హరిత, ఉదయశ్రీ, భాగ్యమ్మ, అనురాధ, మేనేజర్ శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



తుర్కయంజాల్‌లో.. కమిషనర్ అమరేందర్ రెడ్డి తదితరులు



మాడ్గుల: అప్పారెడ్డి పల్లి గ్రామంలో..

పంపిణీకి సిద్ధంగా ఎరువులు

- రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోండి
- పీఏసీఎస్ అధ్యక్షుడు వెంకటేశ్ గుప్తా

ఆమనగల్లు: రైతులకు అవసరమైన ఎరువులు సిద్ధంగా ఉన్నాయని ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్ గుప్తా అన్నారు. శుక్రవారం పట్టణంలోని సింగిల్‌విండో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగిల్‌విండో ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని, అన్నదాతలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, క్వింటా వరికి రూ.2320 మద్దతు ధర పొందాలని చెప్పారు. సన్నరకం వడ్లకు ప్రోత్సాహకంగా ప్రభుత్వం క్వింటాకు రూ.500లను అందించనుందని తెలిపారు.

విద్యారుణం రూ.40 లక్షలు

సింగిల్‌విండో ద్వారా రైతుల ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షల వరకు రుణాలు ఇవ్వనున్నట్లు గంప పేర్కొన్నారు. వారి పిల్లల ఉన్నత చదువుల నిమిత్తం (విదేశాలకు వెళ్లేవారికి)రూ.40 లక్షల వరకు విద్యా రుణాలు అందివ్వనున్నట్లు వెల్లడించారు. ఆమనగల్లు, కడ్తాల్ మండలాలకు సంబంధించి 388 మంది రైతులు రుణమాఫీకి ఎంపికయ్యారని, ఇందులో 215 మందికి రూ.2 లక్షల మాఫీ అయిందని ఆయన చెప్పారు. మిగతా 173 మంది త్వరలో లబ్ధి పొందనున్నారని స్పష్టంచేశారు. సమావేశంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, డైరెక్టర్లు జోగు వీరయ్య, వెంకటయ్య, సేవ్యానాయక్, దోళ్యానాయక్, చేగూరి వెంకటేశ్, శ్రీపాల్, చెన్నమ్మ, జంగమ్మ, డీసీసీబీ ఆమనగల్లు శాఖ మేనేజర్ గోపాల్, సీఈఓ దేవేందర్, సిబ్బంది అల్లాజీ, పద్మాకర్‌రెడ్డి, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ వెంకటేశ్

జీపీ కార్మికులకు ఉచిత వైద్యం

ఇబ్రహీంపట్నం: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ చాలా ముఖ్యమని ఇబ్రహీంపట్నం ఎంపీడీఓ, గ్రామ ప్రత్యేక అధికారి వెంకటమ్మ అన్నారు. స్వచ్ఛత హి సేవలో భాగంగా శుక్రవారం ముకునూర్‌లో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. జీపీ కార్మికులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా దండుమైలారం గ్రామీణ బ్యాంకు మేనేజర్ భానుప్రకాశ్ కార్మికులకు గ్లౌజులు, సబ్బులు, నూనె పంపిణీ చేశారు. అదే విధంగా పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదుతో పాటు బహుమతులు ప్రదానం చేశారు. జీపీ కార్యదర్శి రాజ్‌కుమార్, వైద్య బృందం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం: కార్మికులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

పట్టుదలతోనే కలల సాకారం

- ‘ఆవిష్కార్’ సాంకేతికోత్సవం ముగింపులో విద్యావంతులు

అబ్దుల్లాపూర్‌మెట్: ‘పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు చేయాలి. సమాజానికి దోహదపడాలి. పట్టుదలతో కలలను సాకారం చేసుకోవాలి’ అని విద్యావంతులు సూచించారు. మండల పరిధి పిగ్లీపూర్ గ్రామం అన్నమాచార్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన ‘ఆవిష్కార్’ సాంకేతికోత్సవం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ శాస్త్రవేత్త శ్రీనిలాంగి త్రివేది, అన్నమాచార్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చొప్పా అభిషేకర్‌రెడ్డి మాట్లాడుతూ.. చదువులో ఉన్నతంగా రాణించి గుర్తింపు పొందాలని సూచించారు. రెండు రోజులు సాగిన వర్క్‌షాప్‌లో 450 మంది ఈసీఈ, సీఎస్‌సీ విభాగాలకు చెందిన విద్యార్థులు.. పలు సాంకేతిక ప్రదర్శనలు చేశారు. ఇందులో ఎదుటి మనిషికి అభివాదం చేసే రోబో, డ్రోన్లు, మొబైల్ స్టేషన్ యాంటిన విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇందులో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం శాస్త్రవేత్త త్రివేదిని సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ పీవీ కృష్ణమూర్తి, కలాం యూత్ ఎక్సలెన్స్ ఇండియా ఫౌండర్ నరేష్, కార్యక్రమ కన్వీనర్లు ఆరెంపుల శ్రీనివాసరావు, రమేష్ బాబు, అధ్యాపకులు ఉన్నారు.



శాస్త్రవేత్తను సత్కరిస్తున్న కళాశాల ఈడీ అభిషేక్‌రెడ్డి తదితరులు

సకాలంలో రుణం చెల్లించండి..

- పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి
- కొత్తగా రూ.3 కోట్ల రుణాలు

ఇబ్రహీంపట్నం: రైతులు తీసుకున్న దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలను నిర్ణీత వ్యవధిలో చెల్లించాలని పీఏసీఎస్ చైర్మన్ బిట్ల వెంకట్‌రెడ్డి సూచించారు. పాత రుణాలు చెల్లిస్తేనే కొత్త రుణాలకు అవకాశం ఉంటుందని, తద్వారా బ్యాంకు అభ్యున్నతికి దోహదపడిన వారమవుతామని పేర్కొన్నారు. దండుమైలారం(రాచకొండమైలారం) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం చైర్మన్ వెంకట్‌రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024- 25 సంవత్సరానికి గాను రైతులకు రూ.3 కోట్ల కొత్త రుణాలను ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

గిడ్డంగి నిర్మాణం..

పీఏసీఎస్ పాలకవర్గం తీసుకున్న చొరవతో ప్రభుత్వం మూడున్నర ఎకరాల భూమిని కేటాయించిందని ఆయన తెలిపారు. ఈ స్థలంలో ధాన్యం నిల్వకు గిడ్డంగితో పాటు.. అందరికీ ఉపయోగపడే విధంగా ఫంక్షన్ హాల్‌ను నిర్మించాలని పాలకవర్గం తీర్మానించినట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో ప్రాంతీయ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మేనేజర్ నవీన్‌కాంత్‌రెడ్డి, సహకార సంఘం అధికారి సరస్వతి, డైరెక్టర్లు నర్రా అయ్యప్పరెడ్డి, బాలరాజ్ యాదవ్, మంచాల అంజమ్మ, సార్ల మైసమ్మ, దొండ యాదిరెడ్డి, జిలకపల్లి ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పీఏసీఎస్ సెక్రటరీ ధన్‌రాజ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి

పరామర్శ

తలకొండపల్లి: మండల పరిధి వీరన్నపల్లికి చెందిన సుప్రీత్‌రెడ్డి(22) ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి గురువారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.. శుక్రవారం మృతదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళి అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ మండల ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి టోర్నీకి యాచారం విద్యార్థులు



విద్యార్థినులతో ఉపాధ్యాయ బృందం

యాచారం: జిల్లా స్థాయి పోటీలకు స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఇబ్రహీంపట్నం గురుకుల విద్యాపీఠ్‌లో గురువారం నిర్వహించిన జోనల్ స్థాయి టోర్నీలో అండర్-17 విభాగంలో ఎన్.అలేఖ్య, అండర్-14 విభాగంలో క్రిషిక, సంధ్య, జాన్విలు సత్తాచాటి, జిల్లా స్థాయికి అర్హులయ్యారు. వీరు అక్టోబర్‌లో జరిగే వాలీబాల్ టోర్నీలో పాల్గొంటారని హెచ్ఎం నర్సింహ, ఫిజికల్ డైరెక్టర్ మల్లేశంలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ఉపాధ్యాయ బృందం శుక్రవారం ఘనంగా సత్కరించింది.

ఓపెన్ డిగ్రీ ప్రవేశ గడువు పెంపు

ఇబ్రహీంపట్నం: అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ కోర్సుల్లో చేరేందుకు ఈ నెల 30వ తేదీ వరకు గడువును పెంచినట్లు ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాధిక, సహాయ కేంద్రం కోఆర్డినేటర్ శంకర్‌లు తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో చేరేందుకు ఇంటర్మీడియెట్, నేషనల్ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఇంటర్, రాష్ట్ర ఓపెన్ ఇంటర్ ఉత్తీర్ణులైన వారితో పాటు పాలిటెక్నిక్, రెండు సంవత్సరాల ఐటీఐ కోర్సుల్లో పాసైన వారు తెలుగు, ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశం పొందవచ్చునని చెప్పారు. డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు కోర్సు ఫీజులను ఈ నెల 30లోపు ఆన్‌లైన్‌లో చెల్లించాలని సూచించారు. అలాగే రెండో సెమిస్టర్ పరీక్ష ఫీజులు అక్టోబర్ 2వ తేదీలోపు చెల్లించాలని స్పష్టంచేశారు. మరిన్ని వివరాలకు 7382929772 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఎంపీ మల్లు రవికి సత్కారం

ఆమనగల్లు: పార్లమెంటు పరిశ్రమల శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి నియామకం పట్ల ఆమనగల్లు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు హర్షం వ్యక్తంచేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



ఎంపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కేశవులు

స్వచ్ఛతే ఆరోగ్య రక్ష



చెత్త ఊడుస్తున్న ఎస్ఐ రామకృష్ణ

ఇబ్రహీంపట్నం: అపరిశుభ్రత ఆరోగ్యానికి చేటని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎస్ఐ రామకృష్ణ సూచించారు. స్వచ్ఛత హి సేవలో భాగంగా శుక్రవారం ఆయన.. పట్నం పెద్దచెరువు తూము పరిసరాల్లో చీపురుతో చెత్తాచెదారాన్ని ఊడ్చారు. ఇందులో పుర పర్యావరణ అధికారి ప్రణవ్, పోలీసు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు



తలకొండపల్లి: రోగులను పరీక్షిస్తున్న డాక్టర్

కడ్తాల్: రోగులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని డాక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మైసిగండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిత్యం 60 నుంచి 70 మందికి ఓపీ సేవలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రధానంగా ఒళ్లు నొప్పులు, జలుబు, సాధారణ జ్వరంతో బాధపడుతున్నవారే అధికంగా వస్తున్నారని, వారిని పరీక్షించి, అవసరమైన మందులు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.

ప్రత్యేక వైద్య శిబిరం

తలకొండపల్లి: సీజనల్ వ్యాధుల కాలం నేపథ్యంలో గట్టుఇప్పలపల్లి పీహెచ్‌సీ పరిధి గ్రామాల్లో డాక్టర్ సైదమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం వైద్యురాలు మాట్లాడుతూ.. నిత్యం 100 నుంచి 150 మందికి పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అవసరం ఉన్నవారి రక్త నమూనాలు సేకరించి, పరీక్ష కోసం నగరంలోని తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు పంపిస్తున్నామని, ఫలితాల ఆధారంగా వారికి తగిన వైద్యం చికిత్స అందించనున్నట్లు పేర్కొన్నారు.

‘ఫార్మాసిటీ భూములను మా పేరిట మార్చండి’

యాచారం: ఫార్మాసిటీకి అని తీసుకున్న భూములను.. టీజీఐఐసీ పేరిట మార్చారని, ఆ పట్టా భూములను మరలా.. తమ పేరిట మార్చాలని ఫార్మా భూ బాధితులు కోరారు. ఈ మేరకు శుక్రవారం పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను గాంధీభవన్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఫార్మాసిటీని రద్దు చేస్తామని, పట్టా భూములను ఫార్మాసిటీకి సేకరించబోమని కాంగ్రెస్ పార్టీ పెద్దలు చెప్పారని గుర్తు చేశారు. కానీ అధికారంలోకి వచ్చాక పట్టా భూములను సైతం తీసుకోవడానికి ప్రభుత్వం యత్నిస్తుందని ఆరోపించారు. విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని కోరారు. నక్కర్తమేడిపల్లి, నానక్‌నగర్, తాడిపర్తి, కుర్మిద్ద గ్రామాల రైతులు వెంకట్‌రెడ్డి, చెన్నయ్య, సత్యం, రాజశేఖర్‌రెడ్డి, అచ్చిరెడ్డి, గణేశ్, వెంకట్‌రెడ్డి, నిర్మలమ్మ, మహేందర్‌రెడ్డి, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న భూ బాధితులు

క్రీడల్లో గెలుపోటములు సహజం

- ఆట విడుపుగా ఆడితేనే గుర్తింపు
- చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి
- ఏటీడీఓ వెంకటయ్య
- మైసిగండిలో జిల్లా స్థాయి టోర్నీ ప్రారంభం

కడ్తాల్: క్రీడలు శారీరక దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని గిరిజన సంక్షేమ శాఖ జిల్లా సహాయ అధికారి(ఏటీడీఓ)ఉడుతనూరి వెంకటయ్య అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో రాణించాలని సూచించారు. ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, ఆట విడుపుగా ఆడిన వారే భవిష్యత్తులో రాణిస్తారని స్పష్టం చేశారు. ఆత్మవిశ్వాసంతో ఆటల్లో విజయం సాధించాలని సూచించారు. శుక్రవారం మండల పరిధి మైసిగండి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల మైదానంలో, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, వసతిగృహాల విద్యార్థులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏటీడీఓ.. జ్యోతి ప్రజ్వలన చేసి, టోర్నీ ప్రారంభించారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీల్లో కడ్తాల్, మైసిగండి, ఇబ్రహీంపట్నం, షాద్‌నగర్, ఆమనగల్లు, మహేశ్వరం, రాజేంద్రనగర్ పాఠశాలలకు చెందిన 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకటయ్య మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు నిర్వహిస్తున్న పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎస్‌జీఎఫ్ జోనల్ సెక్రటరీ భీముడు, వసతిగృహాల సంక్షేమ అధికారులు బాలరాజు, రాములు, మురళీమోహన్, రాజు, గోపాల్‌నాయక్, నరేందర్, రాంచంద్రయ్య, పీడీలు రాజు, మంజుల మహేశ్, శంకర్, శేఖర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



క్రీడాకారులతో ఏటీడీఓ వెంకటయ్య, వసతి గృహ సంక్షేమ అధికారులు, పీడీలు